ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.02.06.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వ స్కాలర్ షిప్పులు గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశాలు కల్పించి, వారి జీవితాలను మార్చివేశాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. భారత నేపాల్ దేశాల మధ్య సంబంధాల్లో మూడో పక్షానికి ఎటువంటి స్థానం లేదని మన దేశం స్పష్టం చేసింది.
3. దేశంలో లక్షా 82 వేల ఆయూష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రాథమిక ఆరోగ్య సేవలకు మొదటి వ్యవస్థగా పని చేస్తున్నాయని ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా చెప్పారు.
4. ఎల్ నినో వాతావరణ వ్యవస్థ ఏర్పడుతోందని , దీని వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటాయని ప్రపంచ వాతావరణ సంస్థ WMO హెచ్చరించింది.

**REV PREZ – TRIBALS:**

విద్యాభ్యాసం అనేది వ్యక్తులను స్వావలంబన గలవారిగా, చైతన్య వంతులుగా సమర్థులుగా తీర్చిదిద్దుతుందని, అందుకే అది సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో స్కాలర్‌షిప్ పథకం ద్వారా లబ్ధి పొందిన గిరిజన విద్యార్థులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఆర్థికంగా, సామాజికంగా విద్యా పరంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రగతి సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రభుత్వ స్కాలర్‌షిప్ పథకాలు గిరిజన యువతకు ఉన్నత విద్యను, సరికొత్త అవకాశాలను అందుబాటులోకి తెచ్చి వారి జీవితాలను మార్చివేస్తున్నాయని అన్నారు.

బైట్ ... రాష్ట్రపతి, ముర్ము

భారతదేశంలో ప్రతిభకు కొరత లేదని స్పష్టం చేసిన రాష్ట్రపతి ముర్ము, ఆ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి, అది రాణించడానికి సరైన వేదికను అందించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. గిరిజన వర్గాలకు చెందిన యువతను బలోపేతం చేయడానికి వారి అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్రపతి తెలిపారు. స్కాలర్‌షిప్ పథకాలు అనేవి కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కావని, అవి యువత కలలకు రెక్కలు తొడిగే వాహనాలుగా పనిచేస్తాయని రాష్ట్రపతి అన్నారు.

NSD

**JAISHANKAR-NEPAL:**

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో నేపాల్‌కు చెందిన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ అధినేత రబీ లామిచ్చానే ఆయన ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ చర్చలు భారత్-నేపాల్ అభివృద్ధి భాగస్వామ్యం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న పరస్పర సంబంధాలపై ప్రధానంగా సాగాయని డాక్టర్ జైశంకర్ ఒక సోషల్ మీడియాలో పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇరు దేశాల వృద్ధి, శ్రేయస్సును పెంపొందించడంలో ఈ సంబంధాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

NSD

**MEA-PAK NEPAL:**

ఇదిలా ఉండగా, భారత్-నేపాల్ ద్వైపాక్షిక సంబంధాలలో ఏ మూడో పక్షానికి ఎలాంటి పాత్ర లేదని భారతదేశం స్పష్టం చేసింది. భారత్-నేపాల్ సరిహద్దుకు సంబంధించి నేపాల్ ప్రధానమంత్రి చేసిన వ్యాఖ్యలు, అలాగే ఆ తర్వాత నేపాల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రకటనపై వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానంగా భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ విషయాన్ని తెలియజేశారు. సరిహద్దు అంశాలకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించడానికి ఇప్పటికే ఏర్పాటైన ద్వైపాక్షిక యంత్రాంగాలు ఉన్నాయని, భారత్-నేపాల్ సరిహద్దులో దాదాపు 98 శాతం మేర సరిహద్దు గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, అయితే కొన్ని భాగాలు ఇంకా పరిష్కారం కావలసి ఉందని జైస్వాల్ పేర్కొన్నారు.

**బైట్ - రణధీర్ జైస్వాల్**

జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించి పాకిస్తాన్-యూరోపియన్ యూనియన్ సంయుక్త ప్రకటనలో చేసిన అనవసర ప్రస్తావనలను ఆయన తోసిపుచ్చారు.

NSD

## EVE HOME - IMMIGRATION RULE:

కేంద్ర ప్రభుత్వం ఇమిగ్రేషన్ ఫారినర్స్ నిబంధనలకు చేసిన సవరణలను నోటిఫై చేసింది. దీని ప్రకారం, భారతదేశానికి 180 రోజుల వ్యవధి కోసం వచ్చే విదేశీయులు తమ బసను మరింత పొడిగించుకోవాలని భావిస్తే, వారి వీసా గడువు ముగియడానికి ముందే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో, 180 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత 14 రోజుల లోపు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి వీలుండేది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 'ఇమిగ్రేషన్ అండ్ ఫారినర్స్ ( అమెండ్‌మెంట్) రూల్స్, 2026'ను నోటిఫై చేస్తూ, ఇమిగ్రేషన్ ఫారినర్స్ రూల్స్, 2025 పరిధిలోని రిజిస్ట్రేషన్ కాలపరిమితి అప్పీళ్ల యంత్రాంగంలో కీలక మార్పులను ప్రవేశపెట్టింది. నిర్ణీత గడువు దాటిన తర్వాత ఆలస్యంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అనుమతి ఇస్తారు. ఈ నిబంధనలలో మొదటిసారిగా ఆన్‌లైన్ అప్పీల్ విధానాన్ని చేర్చారు. జారీ అయిన ఏదైనా ఉత్తర్వు వల్ల నష్టపోయిన లేదా ప్రభావితమైన వ్యక్తి ఇప్పుడు బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ కమిషనర్‌కు ఆన్‌లైన్ ద్వారా అప్పీల్ చేసుకోవచ్చు.

NSD

## NADDA-HEALTHCARE:

దేశంలో వైద్య సేవలకు సంబంధించిన విధానంలో కీలక మార్పులు వచ్చాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. గతంలో కేవలం వ్యాధి నయం చేయడం పైనే ఉన్న శ్రద్ధ, ఇప్పుడు నివారణ, పునరావాసం, పాలియేటివ్ వృద్ధాప్య సంరక్షణ వంటి అంశాలతో కూడిన ఒక సమగ్ర వ్యవస్థగా రూపాంతరం చెందిందని ఆయన వివరించారు. ఈరోజు పంజాబ్‌లోని బటిండా ఎయిమ్స్ రెండవ కాన్వొకేషన్ వేడుకలో ఆయన ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా ఒక లక్షా 82 వేలకు పైగా 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' ప్రాథమిక వైద్య

సేవలు అందించడంలో తొలి వేదికలుగా సేవలందిస్తున్నాయని ఆయన చెప్పారు. వ్యాధుల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టడాన్ని ప్రస్తావిస్తూ, 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ పంచాయతీలు, ఆశా కార్యకర్తలు  ఫ్రంట్‌లైన్ ఆరోగ్య సిబ్బంది ద్వారా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహిస్తున్నామని మంత్రి చెప్పారు. ఇప్పటి వరకు 36 కోట్లకు పైగా ప్రజలకు నోటి క్యాన్సర్ పరీక్షలు, 17 కోట్లకు పైగా మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు 9 కోట్లకు పైగా మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.

NSD

**UN MEDAL-PEACEKEEPERS:**

తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని అగస్త్యమలై పర్యావరణ పరిరక్షణ ప్రాంతాలలో జరిగిన అక్రమ ఆక్రమణలను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఆక్రమణల తొలగింపునకు సంబంధించి కాలపరిమితితో కూడిన ఒక నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేసి, ప్రాధాన్యత ప్రాతిపదికన అమలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో పాటు, ఆక్రమణదారుల జాబితాలో గుర్తించిన 118 మంది ప్రస్తుత  రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణ  చట్టపరమైన చర్యలను ప్రారంభించాలని కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన నిర్దిష్ట ఆదేశాలు, అలాగే గతంలో సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. అగస్త్యమలై పరిరక్షణ ప్రాంతంలో ఆక్రమణలు గత కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయని, పైగా అవి మరింతగా విస్తరించాయని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

NSD

**RASHTRIYA BAL PURASKAR – NOMINATION:**

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ 2026 అవార్డుల కోసం కేంద్ర ప్రభుత్వం నామినేషన్లను ఆహ్వానించింది. వివిధ రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరిచిన పిల్లలకు రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందజేస్తారు. ఈ అవార్డుల కొరకు దరఖాస్తులను సమర్పించడానికి జూలై 31వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు. సాహసకృత్యాలు, సామాజిక

సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు-సంస్కృతి సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను, నైపుణ్యాన్ని ప్రదర్శించిన బాలలకు ఈ పురస్కారాన్ని అందజేస్తారు. దేశంలోని ఏ పౌరుడైనా సరే తమ నామినేషన్లను కేవలం జాతీయ అవార్డుల పోర్టల్ (awards.gov.in) ద్వారా మాత్రమే సమర్పించాల్సి ఉంటుందని కేంద్ర మహిళా, శిశు వికాస మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**EL NINO:**

ప్రపంచ వాతావరణ సంస్థ ( WMO) అంతర్జాతీయంగా తీవ్రమైన వాతావరణ మార్పులకు కారణమయ్యే 'ఎల్ నినో' (El Nino) వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీని ప్రభావం ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ఏడాది జూన్ నుండి ఆగస్టు మధ్య కాలంలో ఎల్ నినో ఏర్పడటానికి 80 శాతం అవకాశాలు ఉన్నాయని, ఇది నవంబర్ వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ సంస్థ తెలిపింది. వాతావరణ మార్పుల కారణంగా దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. పసిఫిక్ మహాసముద్రం తూర్పు ప్రాంతంలో తీవ్రమైన పవనాలు బలహీనపడటం వల్ల అక్కడి నీరు వేడెక్కి ఈ ఎల్ నినో వాతావరణ పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ప్రక్రియ వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు వర్షపాత విధానాల్లో మార్పులు వస్తాయి. దీనివల్ల కొన్ని ప్రాంతాలలో కరువు పరిస్థితులు ఏర్పడగా, మరికొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు, వరదలు సంభవిస్తాయి. అలాగే ఇది తుఫానుల ఏర్పాటుపై కూడా ప్రభావాన్ని చూపుతుంది.

NSD

**ఐఎమ్‌డీ - కేరళ:**

గురువారం నాటికి కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. జూన్ 4వ తేదీ నుండి నైరుతి రుతుపవనాలు లక్షద్వీప్

సముదాయంలోని మరికొన్ని ప్రాంతాలు, కేరళ, తమిళనాడు  ఆగ్నేయ బంగాళాఖాతంలోని మిగిలిన ప్రాంతాలలోకి మరింత ముందుకు సాగడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎమ్‌డీ పేర్కొంది.

NSD

**REV PREZ – TRIBALS:**

President Droupadi Murmu has said that education is a powerful means of empowerment as it enables individuals to become self-reliant, aware and capable. Addressing the tribal beneficiaries of scholarship scheme in New Delhi today, the President said that true development can only be achieved when all sections of society progress socially, economically, and educationally. She highlighted that the government scholarship schemes have transformed the lives of tribals by enabling access to higher education and new opportunities. President Murmu emphasized that India has no shortage of talent and stressed on the need to identify, nurture, and provide the right platform for it to flourish. (Byte - Droupadi Murmu) The President said that the Central government is making continuous efforts, through various schemes, to empower and uplift the youth belonging to tribal communities. She added that scholarship schemes are not merely means of financial assistance but it serve as vehicles to give wings to the dreams of youth. President Murmu said, scholarships open doors to new possibilities in the lives of youth who possess immense talent but are held back from progressing due to a lack of resources. The President said that the youth represent the strength, hope, and bright future of the nation. She urged the young people, especially those from tribal communities, not to forget their roots and their people.

**JAISHANKAR-NEPAL:**

External Affairs Minister Dr S Jaishankar met Nepal's Rastriya Swatantra Party Chairperson Rabi Lamichhane and his delegation in New Delhi today. In a social media post, Dr Jaishankar said that their discussions focused on India Nepal development partnership and people-to-people ties. He added that these have a crucial role in promoting growth and prosperity.

**MEA-PAK NEPAL:**

India has asserted that there is no role of any third party in bilateral relations of India and Nepal. External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said this while replying to a question on remarks of Prime Minister of Nepal concerning India-Nepal boundary as well as the subsequent statement issued by the Ministry of Foreign Affairs of Nepal. He said there are established bilateral mechanisms to deal with all aspects of boundary matters. Mr Jaiswal said that while close to 98 per cent of the India-Nepal boundary has been demarcated, there are some unresolved segments. **(S/B-RANDHIR JAISWAL)** India has also rejected the unwarranted references made in Pakistan-European Union joint statement regarding Jammu and Kashmir. Mr Jaiswal said that the Union Territories of Jammu and Kashmir and Ladakh are integral and inalienable parts of India. He said that those who have no locus standi on such matters should desist from making any comment. **(S/B-RANDHIR JAISWAL)**

**EVE HOME - IMMIGRATION RULE:**

Centre has notified amendments to the Immigration and Foreigners Rules, mandating that foreigners arriving in India for up to 180 days must register themselves before the expiry of their visa if they seek to extend their stay in the country. Previously, registration had to be completed within 14 days after the end of the 180-day period. The Ministry of Home Affairs has notified the Immigration and Foreigners (Amendment) Rules, 2026, introducing key changes to registration timelines and the appeals mechanism under the Immigration and Foreigners Rules, 2025. However, late registration beyond this period will now be permitted only under emergent circumstances. For the first time, an online appeal system has been added in the rules. A person affected by any order can now file an online appeal with the Commissioner of the Bureau of Immigration. The appeal must be filed within 30 days of receiving the order. The Commissioner will have to give a decision after hearing the concerned party and the matter should be resolved within 60 days.

**NADDA-HEALTHCARE:**

Health and Family Welfare Minister JP Nadda has said that country's healthcare approach has evolved from a predominantly curative model to a comprehensive framework. This framework consists of preventive, rehabilitative, palliative and geriatric care. He said that over one lakh 82

thousand Ayushman Arogya Mandirs are serving as the first point of contact for healthcare services across the country. He was addressing the second convocation ceremony of AIIMS Bathinda in Punjab today. Emphasizing the government's focus on preventive healthcare, the Minister said that all individuals above 30 years of age are being encouraged to undergo regular screening through Panchayats, ASHA workers and frontline health personnel. Sharing the progress achieved under these initiatives, he said that over 36 crore people have been screened for oral cancer, more than 17 crore women for breast cancer and over 9 crore women for cervical cancer. The Minister lauded the AIIMS contribution towards strengthening tertiary healthcare, medical education and research in the region. The Minister also dedicated the Child Development and Early Intervention Centre to the community. The Centre will play a crucial role in the early identification, diagnosis and management of developmental disorders and disabilities among children.

**UN MEDAL-PEACEKEEPERS:**

Over 550 Indian peacekeepers, including 53 women, serving with the UN Mission in South Sudan were honoured for their dedication and commitment to protecting civilians and supporting peace building efforts in the conflict-affected country. A total of 565 Indian Blue Helmets and 464 Rwandan peacekeepers received the UN Medal of Honour at a ceremony in South Sudan's Malakal city, yesterday. There were 53 women among the 565 Indian Blue Helmets. Blue Helmets refers to military personnel, police officers, and civilian experts serving under the operational command of the United Nations peacekeeping forces. The peacekeepers were recognised for their efforts in protecting civilians through patrols, community engagement, veterinary camps, women's self-defence training, combating gender violence, and improving humanitarian access. Reacting to the honour, the Permanent Mission of India to the United Nations congratulated the Indian contingent. In a social media post, it said Indian Blue Helmets have consistently upheld the highest standards of professionalism in all their spheres of operation.

**SC-AGASTHYAMALAI:**

Taking a serious note of encroachments within the protected areas of the Agasthyamalai ecological landscape in Tamil Nadu and Kerala, the Supreme

Court has directed that a time-bound eviction plan be prepared and implemented on a priority basis. The apex court also directed that disciplinary and legal action be initiated against all identified 118 serving and retired government servants who are found to be encroachers. A bench of Justices Vikram Nath and Sandeep Mehta said encroachments within the protected areas of Agasthyamalai landscape have persisted and proliferated over several decades despite specific directions issued by the Madras High Court and the orders passed by the top court.It said the eviction plan should include comprehensive measures for physical eviction, legal action against wilful violators and post-eviction ecological restoration.

**REV.CBSE REVALUATION PORTAL:**

The CBSE revaluation portal for class 12th is currently supporting over 8 thousand concurrent users. In a social media post, the Central Board of Secondary Education (CBSE) said that more than 16 thousand students have successfully completed their submissions so far. The Board said that the platform has been further refined based on student feedback. It added that session time limits have also been extended to make the process more convenient and seamless for students. CBSE further assured that it remains vigilant and responsive to ensure that students are facilitated in every possible way. CBSE said that the platform was targeted by denial-of-service attack, which generated nearly 1.5 million hits within a span of two minutes. The board also recorded more than one lakh attempts to gain unauthorised access to files hosted on the system. Earlier today, CBSE announced that the portal for applying for Verification of issues observed in supplied scanned copy of answer book and Re-evaluation of answers for Answers for Class 12th students has been made live. The portal will remain open till 6th of this month. Students will have to log in through the CBSE website using their Aadhaar number and submit applications online. The board said the entire process, including payment of fees, will be conducted digitally. The board said the fee for verification of issues observed in supplied scanned copies of answer books is Rs 100 per answer book, while re-evaluation of answers will be charged at Rs 25 per question. The fee can be paid only through online modes such as UPI, credit card, debit card and net banking.

## RASHTRIYA BAL PURASKAR – NOMINATION:

The Government has invited nominations for the Pradhan Mantri Rashtriya Bal Puraskar (PMRBP) 2026. This prestigious award is conferred by the President to children who have made exceptional contributions in various fields. The last date for submission is 31st July. The award is presented to children who have demonstrated excellence in categories including bravery, social service, environment, sports, art and culture, and science and technology. The Ministry of Women and Child Development informed that nominations from any citizen will be received only through the National Awards Portal on awards.gov.in.

## EL NINO:

The World Meteorological Organisation (WMO) has issued a strong warning that the El Nino weather pattern is forming and is expected to cause extreme weather around the world this year. The weather agency said, there is 80 percent chance that an El Nino event will develop between June and August this year and it is expected to last till November. Scientists said, climate change will make its impact severe. The El Nino forms when weakening trade winds result in warmer waters in the eastern Pacific. This phenomenon often leads to higher global temperatures and altered rainfall patterns, causing droughts in some regions and heavy rainfall and flooding in other region. It also affects hurricane formation.

## IMD – KERALAM:

India Meteorological Department (IMD) has forecast that the Southwest monsoon is likely to set in over Keralam around Thursday. The conditions are favourable for further advance of the southwest monsoon into some more parts of Lakshadweep Islands, Kerala, Tamil Nadu and the remaining parts of southeast Bay of Bengal from around 4th June.